# ఓడిస్సా టూ మహారాష్ట్ర గంజాయి రవాణా

## ముగ్గురి నిజామాబాద్ గాంజా బ్యాచ్ దందా

## రెండు కోట్ల గంజాయి రవాణా గుట్టు రట్టు చేసినకామారెడ్డి పోలీసులు









కామారెడ్డి,నిజామాబాద్: నిజామాబాద్కు చెందిన గంజాయి బ్యాచ్ అంతా రాష్ట్రంగా సాగిస్తున్న గంజాయి రవాణాను కామారెడ్డిపోలీసులు రట్టు చేశారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా నే కాకుండా రాష్ట్రాల సరిహద్దులనుదాటిస్తు గంజాయి రవాణాలో ఆరి తేరిన గాంజాబ్యాచ్ దందాను బ్రేక్ చేసినట్లుకామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు... కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీమాట్లాడుతూ... నిజామాబాద్ కు చెందిన కరీముల్లా అలియాస్ కరీం , గైని సుభాష్. షేక్రహీమ్ లు గంజాయి దందా చేస్తున్నారు. ముగ్గురు అంతా రాష్ట్రంగా గంజాయి రవాణా చేస్తుండగాఇదివరకు కేసులు ఉన్నాయి. అశోక్ లేలాండ్వాహనం లో సుమారు 387.128 కిలోల గంజాయిని ఓడిస్సా నుంచి మహరాష్ట్రలోని నాసీక్ కుతరలిస్తున్నారు. కామారెడ్డి పోలీసులకు గంజాయి రవాణా విషయం ఉప్పంధ దంతో కామారెడ్డి డిఎస్పీ మధుసుధన్ఆధ్వర్యంలో ఐదు టీం లో తనిఖీలు చేపట్టారు. దేవుని పల్లి పోలీసులు క్యాసంపల్లిశివారులోని రాయల్ బాబా వద్ద అశోక్ లే ల్యాండ్ వాహనంలో పనస పండ్ల చాటున గంజాయి రవాణాజరిగినట్లు గుర్తించి పట్టుకున్నారు. షేక్ కరీముల్లా అలియాస్ కరీం తో పాటు గైనిసుభాష్, షేక్ రహీం ను పట్టుకున్నారు. వారివద్ద స్వాధీనం చేసుకున్న గంజాయి విలువబహిరంగ మార్కెట్లో రూ.1,93,56,400 లుగా గుర్తించారు. యువత భవిష్యత్ లక్ష్యంగాఇటివల కాలంలో కామారెడ్డి జిల్లాలో ఆపరేషన్ కవచ్ పేరుతో డ్రగ్స్ నియంత్రణకు పోలిస్ శాఖ ఉక్కుపాదం మోపుతుంది. ముగ్గురుపట్టుబడగా పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఎస్పి రాజేష్ చంద్రతెలిపారు.

గంజాయి అక్రమ రవాణా రాకెట్ ను చేదించిన డీఎస్పీ మధు సుధన్, కామారెడ్డిరూరల్ సీఐ శ్రీధర్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్, బిబీ పేట ఎస్ఐ విజయ్, పిట్లం ఎస్ఐఆంజనేయులు. మాచారెడ్డి ఎస్ఐ అనిల్, సదాశివనగర్ ఎస్ ఐ పుష్ప రాజ్ లను పోలీస్సిబ్బంది అభినంధించారు.
అంతరాష్ట్రగంజాయి రవాణా దందా వేనుక గాంజావాలాలు?... కామారెడ్డిపోలీసులు ఓడిస్సా నుంచి మహారాష్ట్ర కు రవాణా చేస్తున్న నిషేదిత గంజాయి రాకెట్ వెనుకనిజామాబాద్ కు చెందిన ముగ్గురు కీలక వ్యక్తులు పట్టుబడగా వారి వేనుక గాంజావాలాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తంఅవుతున్నాయి.. మన్యం నుంచి గంజాయి రవాణా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందినవారు అరి తెరారు. జిల్లా కేంద్రంగా గంజాయి దందాలో రాటుదేలిన వారికి ఇటు పోలీస్అటు ఎక్సైజ్ శాఖలో సంబంధాలు ఉండటంతో వారి పేర్ల వెనుక గాంజావాలాలు అని పేరు సార్థకనామధేయం గా ఉంది.. పోలీస్ శాఖ పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి, పదుల సంఖ్యలో కేసులునమోదు చేసిన గంజాయి దందాకు మాత్రం బ్రేక్ పడలేదు. ప్రధానంగా క్వింటాళ్ల కొద్దిగంజాయి రవాణా వాటిని ఎగుమతిలో సరుకులు లారీలలో( డి సి యం, ఐచర్ ) తరలించడం దానిరవాణాకు కార్లు రెక్కి నిర్వహించడం లో నిజామాబాద్ గంజాయి స్మగ్లర్ల పేరు మోసినారు.
గతంలో కామారెడ్డి, నిజామాబాద్ తో పాటు ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మంజిల్లాలలో పట్టుబడినప్పుడు నిజామాబాద్ కు చెందిన గాంజావాలాల పేర్లు మొదట తెరమీదకువచ్చాయి.

చాలా రోజుల తర్వాత కామారెడ్డి పోలీసులు రెండు కోట్ల గంజాయి రవాణా వెనుకసూత్రధారులు నిజామాబాద్ వాసులను అరెస్టు చేయగా పాత్రదారులు గాంజావాలలు అనే చర్చజరుగుతుంది....

# యోగా ఆరోగ్యప్రధాయని.. జిల్లా జడ్జి భారత లక్ష్మీ







నిజామాబాద్ లీగల్, బతుకమ్మ మానవ ఆరోగ్య స్థితిగతులను మార్చే శక్తి యోగాకుఉన్నదని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవీఎన్ భారత లక్ష్మీ అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయసేవా అధికారసంస్థ ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో ఆమె అదనపు జిల్లా జడ్జి సుగాలి నారాయణ, బార్ అధ్యక్షుడు నీలకంఠ రావు, జూనియర్ సివిల్ జడ్జి పాముజుల శ్రీనివాస్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్, జిల్లా కోర్టు ముఖ్య పరిపాలన అధికారి గోవింద్ రావు, కోర్టు సిబ్బంది, విద్యార్థులతో కలిసి యోగా చేసిన అనంతరం మాట్లాడుతూ.మానవ శరీరానికి అనారోగ్యసమస్యలు రానీయకుండా యోగా కాపాడగలదని తెలిపారు. నిత్యజీవితంలో యోగా చేయడానికి సమయంకేటాయించుకోవాలని ఆమె కోరారు.పని ఒత్తిడి నుండి స్వాంతన చేకూర్చుకోవడానికి యోగానుమించిన ఔషధం లేదని పేర్కొన్నారు.-చిన్ననాటి నుండే యోగాను జీవితంలో భాగం చేసుకోండి -అదనపు జిల్లా జడ్జి సుగాలి నారాయణ మానసిక ప్రశాంతతకు యోగా ముఖ్యమైన ఆరోగ్య సాధనమనినిజామాబాద్ అదనపు జిల్లా జడ్జి సుగాలి నారాయణ అన్నారు. నిజామాబాద్ నగరంలోనినాగారంలో గల ప్రభుత్వ బాలుర పరిశీలక గృహంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగాదినోత్సవంలో ఆయన బాలురచే యోగా చేయించి యోగా వలన లభించే ప్రయోజనాలువివరించారు.చిన్ననాటి నుండి యోగాను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు.యోగాతో శరీరాన్నిమరల్చడం మూలంగా జీవ నాడులలో కదలికలు ఏర్పడి ఆరోగ్యవంతంగా ఉంచుతాయని ఆయనతెలిపారు.నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నీలకంఠ రావు యోగా వలన సమకూరేప్రయోజనాలు తెలిపారు. కార్యక్రమంలో పరిశీలన గృహం పిటి నాగరాజు, ప్రొబెషన్ అధికారి యాసీన్ అహ్మద్, ప్రభాకర్, శ్రావణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్ర్రాలలో బందోబస్త్ ఏర్పాట్లు పర్యవేక్షించిన ఇంచార్జి సీపీ






నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న నీట్-2026 పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా నిజామాబాద్ ఇంచార్జి పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఆదివారం డిచ్ పల్లి తెలంగాణ యూనివర్సిటీ , బోధన్, నిజామాబాద్ లోని పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి సీపీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు విస్తృతమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అలాగే పరీక్షల నిబంధనలు కచ్చితంగా అమలు కావాలనే దృష్ట్యా సెక్యూరిటీ చెక్‌లను కఠినంగా నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని తెలిపారు. నగర ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి పరీక్షల నిర్వహణ విజయవంతం కావడానికి తోడ్పడాలని కోరారు. సీపీ వెంట అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏ.సి.పి లు,సి.ఐ లు, ఎస్.ఐలు ఉన్నారు.

# ఇద్దరు పిల్లలకు ఎలుకల మందు తినిపించిన కసాయి తల్లి

## భర్త స్వగ్రామంలో ఉందామంటుండటంతో కలహాలు


## చికిత్స పొందుతు ఇద్దరు చిన్నారుల మృతి






ఖమ్మం , బతుకమ్మ: ఖమ్మం నగరంలో విషాదం... ఇద్దరు పిల్లలకు బిస్కెట్లలో ఎలుకల మందు కలిపి తినిపించిన తల్లి.చికిత్స పొందుతూ ఇద్దరు పిల్లలు మృతి చెందిన సంఘటన అదివారం వెలుగు చూసింది. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ లోని గుర్రాల పాడు గ్రామానికిచెందిన లింగరాజు-స్వాతి దంపతులకు ఇద్దరు కుమారులు. ఒకరికి ఆరు సంవత్సరాలు,ఒకరికి ఐదు సంవత్సరాలు. గత రెండు సంవత్సరాలుగా ఖమ్మం నగరంలోని పంపింగ్ వెల్రోడ్ లో నివాసం ఉంటున్నారు. గుర్రాల పాడు లో ఉందామని భర్త చెప్పడంతో ఇద్దరి మధ్యకలహాలు జరుగుతునాయి. శనివారం భర్త బయటకు వెళ్లిన సమయంలో పిల్లలకు అన్నం(బిస్కెట్లు) ఎలుకల మందు కలిపి తినిపించిన తల్లి ఇద్దరు పిల్లలు అపస్మారక స్థితికిచేరుకోగానే ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఈమేరకు ఖమ్మం పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## తీర్మాన్ పల్లిలో రోడ్డు ప్రమాదం ఇద్దరికీ తీవ్ర గాయాలు









ఇందల్వాయి బతుకమ్మ :ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని తీర్మాన్ పల్లి గ్రామ శివారులో గల శివాలయం వద్ద కారు, బైకు ఢీకొనడంతో బైకుపై వెళుతున్న జక్రాన్ పల్లి గ్రామానికి చెందిన ప్రణీత్. గంగా ప్రసాద్. ఫోటో స్టూడియో కోసం తీర్మాన్ పల్లి గ్రామానికి వచ్చి వెళుతున్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. బైకుపై వెళ్తున్న ఇద్దరికీ యువకులకు తీవ్ర గాయాలయ్యాయి కారులో ప్రయాణిస్తున్న శ్రీకాంత్ తో పాటు అతని కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలతో పాయటపడ్డాడు, దీంతో ఊపిరి పీల్చుకుని పోలీసులకు సమాచారం అందించినట్లు ఎస్ ఐ సుమలత తెలిపారు, ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆమె అన్నారు, ఈ ప్రమాదంలో ఎవరికీ ప్రాణా నష్టం జరగలేదు ఘటన స్థలానికి 108 అంబులెన్స్ సిబ్బంది పైలెట్ అబ్దుల్ కలాం. మెడికల్ టెక్నీషియన్ అంబాదాస్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఘటన స్థలానికి ఇందల్వాయి ఎస్ ఐ సుమలత. చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నామని తెలిపారు ఎస్ ఐ తెలిపారు.

## సమాజ హీతంలో యువత భాగస్వాములు కావాలి




నిజామాబాద్అర్బన్, బతుకమ్మ: మాదక ద్రవ్యాల నివారణలో, సైబర్ నేరాల నియంత్రణ సమాజభద్రతకు యువత భవిష్యత్తు కట్టుబడి ఉండాలని పిఆర్టియు తెలంగాణ గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి అన్నారు. ఆదివారం నోబెల్ ఇండియా గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఇంపీరియల్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పి ఆర్టి యు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు హాజరై కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూడ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడంతో పాటు వ్యసనంగా మారుతుంది, మనిషి ఆలోచన శక్తి, విచక్షణను హరించి వేస్తాయని, కావున యువత తమ భవిష్యత్తును ఉన్నతమైన లక్ష్యాలనుకోల్పోతున్నారన్నారు. ఒకవైపు డ్రగ్స్ యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తుంటే, మరోవైపు సైబర్ నేరాలు ప్రజల కష్టార్జితాన్నిక్షణాల్లో దోచుకుంటున్నారు. కావున డ్రగ్స్ కు దూరంగా ఉండి, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందరం కలిసి డ్రగ్స్ రహితసమాజానికి పాటుపడదాం మరియు సైబర్ నేరాల నియంత్రణ పట్ల జాగ్రత్త పడదామని పి ఆర్ టియు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నోబుల్ ఇండియాగ్లోబల్ ట్రస్ట్ నేషనల్ ప్రెసిడెంట్ షేక్ నయీమ్ , తెలంగాణ ప్రెసిడెంట్ వసిముద్దీన్, జిల్లా ప్రెసిడెంట్ అసద్ అలీ, జమాతే ఇస్లామిక్ హింద్ ప్రతినిధి హుస్సేన్, బంగారు సాయిలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

